## వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించండి

### కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన తన పర్యటనలో వద్ద ఉన్న హిందూ,ముస్లిం,క్రైస్తవ శ్మశాన వాటికలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడ



భాగంగా అజిత్‌సింగ్‌నగర్,సుందరయ్య కట్ట కండ్రిక జంక్షన్ వేముల శ్యామలాదేవి రోడ్,ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతాలన్నీ పర్యటించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సుందరయ్య కట్ట వద్ద పర్యటించి క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసేయాలని అధికారులను ఆదేశించారు. కండ్రిక జంక్షన్ ఇన్నర్ రింగ్ రోడ్ కావాల్సిన మౌలిక వసతులన్నీ కల్పించాలని, మరమ్మత్తులన్నీ త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్ వద్ద జంక్షన్‌లో హరితాన్ని పెంచాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్‌ని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.శ్రీనివాసరెడ్డి,అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్ లోక్‌సభలో ఆమోదంతో

## కార్పొరేషన్ కార్యాలయంలో వేడుకలు

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్ లోక్‌సభలో ఆమోదం పలికినందుకు గాను వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి.చంద్రశేఖర్,ఎ.రవీంద్రరావు,చీఫ్ మెడికల్ హెల్త్



ఈవేడుకలు జరుపుకుంటున్నామని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్ లోక్‌సభలో ఆమోదం పొందినందుకు గాను కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ధ్యానచంద్ర అధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమన యాట్లాడుతూ జోనల్ కార్యాలయాలు, స్వచ్ఛంధ సంస్థలు,వసతి గృహాలలో కూడా ఈ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి,ప్రాజెక్ట్ ఆఫీసర్ యుసిడి విజయలక్ష్మి,అకౌంట్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, అకౌంట్ ఎగ్జామినర్ చక్రవర్తి,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ,డాక్టర్ గోపాల నాయక్,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు గణితంలో పురోగతి సాధించేలా కృషి

**పెనమలూరు/మచిలీపట్నం ఏప్రిల్2, ప్రభాతవార్త :** ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కనీస విద్యాభ్యాసం సజావుగా నేర్చుకునేలా కృషి చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ నిర్మాణ వాలంటీర్లకు సూచించారు.గురువారం ఉయ్యూరు మండలంలోని పెద ఓగిరాల గ్రామం నందగల ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక పరిశీలన చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఏ మేరకు చదువు నేర్చుకున్నారో పరిశీలించారు.ప్రతి ఒక్క విద్యార్థికి తప్పనిసరిగా కూడికలు,తీసివేతలు,హెచ్చివేతలు, భాగాహారాలు నేర్చుకోవడంతోపాటు తెలుగు, ఆంగ్లం చదవడం రాయడం వచ్చేలాగా నేర్పించాలన్నారు.వాలంటీర్లు ప్రత్యేకశ్రద్ధతో విద్యార్థులు గణితం ఎలా చేస్తున్నారో క్షుణ్ణంగా పరిశీలించాలని ఏ తప్పు చేస్తున్నారో గమనించి ఎలా సరిదిద్దాలో తెలియజేయాలన్నారు. అప్పుడే వారు విద్యలో పురోగతి సాధించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, సిఆర్‌పి పుష్పలత,వాలంటీర్లు బి.దీపిక తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత

### -కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను సంబంధించిన ఆస్తి పన్ను డిమాండ్ జనరేషన్ ప్రక్రియలో భాగంగా సర్వర్ నిర్వహణ పనులు చేపడుతున్నందున,ఏప్రిల్ 2 నుండి ఈ నెల 5 వరకు ఆస్తి పన్నుకు సంబంధించిన ఆన్‌లైన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేయబడినట్లు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. కావున ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని,మరలా ఆస్తి పన్నుకు సంబంధించి ఏప్రిల్ 6వ తేదీ నుండి కొత్త డిమాండ్‌కు పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాల్సిందిగా ఆయన కోరారు. ప్రజలు డ్రైనేజీ,వాటర్ పన్ను బకాయిలు చెల్లించేందుకు ఎటువంటి అంతరాయం ఉండదని,యథావిధిగా విఎంసి వారి క్యాష్ కౌంటర్లలో కాని అవర్‌విఎంసి.ఓఆర్‌జి వెబ్‌సైట్ ద్వారా గాని చెల్లించవచ్చని ఆదేశించారు.

## వేణుగోపాలునికి మాస కళ్యాణం

**గంపలగూడెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం, నెమలి గ్రామములో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో చైత్ర మాస పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామి వారికి మాస కళ్యాణం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మాస కళ్యాణము నందు 12 మంది దంపతులు పీటల మీద కూర్చున్నారు. దేవస్థానం సహాయ కమిషనర్ కార్య నిర్వహణ అధికారి శ్రీమతి ఎన్ సంధ్య, పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌పి మైలవరం బ్రాంచ్ కాల్వకు మొక్కుబడిగా సాగర్ నీరు విడుదల

**ఎ కొండూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ థర్డ్ జోన్ మైలవరం బ్రాంచ్ కెనాల్‌కు అధికారులు మొక్కుబడిగా విడుదల చేసిన నీరు



ఆయకట్టు చివరి భూముల వరకు సరఫరా జరగడం లేదని ఈ నీటి సరఫరా విషయంలో మైలవరం ఇన్‌చార్జ్ డిఈఈ, ఎఈలు, జెఈలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మైలవరం డిఈఈ ఇంకా ఇతర అధికారుల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వల్ల రెగ్యులర్ అధికారులు లేకపోవడం అలాగే కాల్వలపై పహారా ఉండే లస్కర్ల పోస్టులు సైతం ఖాళీగా ఉండడంతో మైలవరం బ్రాంచ్ కెనాల్ వెల్వడం మేజర్, ఎ కొండూరు వద్ద జమలాపురం, గానుగపాడు మేజర్లకు నీరు సరఫరా సక్రమంగా లేక ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతూ ఇకనైనా మైలవరం ఎన్ఎస్‌పి డిఈఈ రెగ్యులర్ పోస్టు నియమించాలని అలాగే ఏఈలు లస్కర్లను నియమించికాల్వలకు విడుదల చేయాల్సిన అధికారుల నిర్ణయం క్యూసెక్కుల ప్రకారం విడుదల చేసి కాల్వల ఆయకట్టు చివరి భూముల వరకు సాగర్ జలాలు సరఫరా చేసి మొక్కజొన్న మామిడి ఇంకా ఇతర ఆరుతడి పంటలను రక్షించి ఆదుకోవాలని మైలవరం తిరువూరు నియోజకవర్గాల ఆయకట్టు సన్న చిన్నకారు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి

**పెనమలూరు ఏప్రిల్2,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి కేంద్రప్రభుత్వం పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం ప్రతి తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీక అని పెనమలూరు శాశనసభ్యులు బోడేప్రసాద్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంపై ప్రతి తెలుగువాడి ఆత్మగౌరవ ప్రత్యేక గుర్తింపుగా భావిస్తూ పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం పోరంకి పార్టీకార్యాలయం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యేతో పాటు పలువురు నేతలు ద్విచక్రవాహనాలపై ర్యాలీగా తిరుగుతూ పార్టీ ఖ్యాతిని ప్రకటించారు.మనకలల రాజధాని అమరావతి దేశ అత్యున్నత చట్టసభలు లోక్‌సభలోను రాజ్యసభలోను చట్టబద్ధత కల్పించే బిల్ల అమోదించబడిన సందర్భంగా సహకరించిన ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప మఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పెనమలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బోడేప్రసాద్ సారథ్యంలో



పెనమలూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహంవద్ద సంబరాలు నిర్వహించారు. క్రొవ్వొత్తులతో వెలుగులను చూపిస్తూ విన్నూత్నంగా ప్రదర్శించారు.కోయ ఆనందప్రసాద్,మారుపూడి ధనకోటేశ్వరరావు స్వీట్లు పండ్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ అధికారులు సంయమనంతో ప్రజలకోసం పనిచేయాలి

**ఎ కొండూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఏప్రిల్ 2 నుండి ఆయా గ్రామ పంచాయతీల 5ఏళ్ల పదవీ కాలం పూర్తికావడంతో ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలు ఆర్‌డబ్లుఎస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఈ ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా సంయమనంతో పనిచేయాలని ఎన్‌టిఆర్ జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి తిరువూరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.హనుమంతరావు కోరారు. ఎ కొండూరు మండల ప్రజా పరిషత్తు మీటింగ్ హాల్లో గురువారం ఉదయం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడి డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ మండలంలో 21 గ్రామ పంచాయతీలు 18 శివారు తండా గ్రామాల్లో ప్రజలకు ఈ ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు పక్షులకు వన్య ప్రాణులకు ఏర్పాటు చేసిన నీటి తొట్టెల్లో తాగునీరు అందుబాటులో ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని జెడి డాక్టర్ ఎం హనుమంతరావు కోరారు. గ్రామాల్లో చెడిపోయిన చేతి పంపులను రిపేర్లు చేయాలని ఉపాధి హామీ పథకం పనులు సక్రమంగా జరిగే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ జరిగే పోషకాహారం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని చిన్నారుల హాజరు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి





ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు రుచిచూసి యాప్‌లో నమోదు చేయాలని గ్రామాల్లో వివిధ శుభకార్యాల్లో వండే ఆహారం తాగునీరు పరిశుభ్రతపై సెక్రటరీలు ప్రత్యేకంగా దృష్టి సారించాలని ప్రతి గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆసుపత్రుల వద్ద వెంటనే చర్యలు తీసుకుని తాగునీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం చర్యలు తీసుకుని ఆదుకోవాలని జెడి డాక్టర్ హనుమంతరావు కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు, డిప్యూటి ఎంపిడివో సుందర్‌లాల్, ఉపాది హామీ ఎంపివో అనురాధ, వెలుగు ఎంపిఎం యెహోషువా, వెటర్నరీ డాక్టర్లు ఎంఈవో-1 ఎం.రాజశేఖర్ వివిధ శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ సర్పంచ్,కార్యవర్గ సభ్యుల వీడ్కోలు సభ

**కంచికచర్ల ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** కంచికచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంచికచర్ల మార్కెట్ యార్డ్



చైర్మన్, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్నీ తొలుత సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, మరియు కార్యవర్గ సభ్యులకు కోగంటితో పాటు పలువురు దేశం నాయకులకు శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతి కార్యవర్గ సభ్యులకు నూతన వస్త్రాలను సర్పంచ్, కోగంటి చేతుల మీదుగా బహుకరించడం జరిగినది. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డ్‌చైర్మన్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సర్పంచ్ కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐదేళ్ల కాల పరిపాలనలో సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు కంచికచర్ల పట్టణ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. కొన్ని కోట్ల ప్రభుత్వ నిధులతో కంచికచర్ల పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దారు. పట్టణ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా సర్పంచి వేల్పుల సునీత శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ఏఎంసీ ఛైర్మన్ కోగంటి బాబు ఇతర దేశం నాయకుల సహాయ సహకారంతో పల్లె పండుగ నిధులతో గ్రామాలు అంతర్గత రహదారులు, పలు కాలనీల నందు సి సి రోడ్లు త్రాగునీరు మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఐదేళ్ల మాతో కలిసి నడిచిన నా కార్యవర్గ సభ్యులకు అధికారులకు ముఖ్యంగా నాకు సహకరించిన గ్రామ ప్రజలకు మా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసిన సర్పంచి వేల్పుల సునీత శ్రీనివాసరావు, ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులతో పాటు దమ్మాలపాటి రాజా, పట్టణ అధ్యక్షులు వేమ కిషోర్, టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్, ఎంపీటీసీ సభ్యులు బర్రె ఉదయ్ కిరన్, శేషం మధు, పుల్లగూర బాబు, పంచాయతీ అధికారి ప్రియాంక, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛరథంతో ప్రజల్లో పరిశుభ్రత పై అవగాహన

**తిరువూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు నియోజకవర్గం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరువూరు మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో స్వచ్ఛ రథాన్ని స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాలు మరియు పట్టణాలు స్వచ్ఛంగా ఉంటే ప్రజల ఆరోగ్యం





మెరుగుపడు తుందన్నారు. స్వచ్ఛరథం ద్వారా గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, చెత్త వర్గీకరణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రచారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే శ్రీనివాసరావు తెలిపారు.ముఖ్యంగా యువత, మహిళా సంఘాలు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా నిలవాలని, ప్రతి ఇంటి వద్ద చెత్తను వేరు చేసి ఇవ్వడం అలవాటు చేసుకోవాలని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిబాబు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బేబి తమోఘ్నను అభినందించిన సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని అందుకున్న ఎన్టీఆర్ జిల్లా హెడ్ కానిస్టేబుల్ తులసి చైతన్య (పోలీస్ స్విమ్మర్)కుమార్తె బేబీ తమోఘ్నను సిపి రాజశేఖరబాబు గురువారం అభినందిం చారు. హెడ్



కానిస్టేబుల్ 2410 తులసి చైతన్య,కుమార్తె బేబీ తమోఘ్నలను కలిసి వివరాలడిగి తెలుసుకున్నారు. అతి చిన్న వయస్సులో పతకాలను గెలిచినందుకు అభినందించారు. ఇదే విధంగా అన్ని పోటీలలో పాల్గొని పతకాలను మరిన్న రికార్డులను కైవసం చేసుకొని ఆంధ్రప్రదేశ్,ఎన్టీఆర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోలీస్ స్విమ్మర్ అయిన తమోఘ్న వయస్సు 5 సంవత్సఆరలు,ఈమె జర్మనీ నుండి ఆస్ట్రికాయు 6.3 కిలోమీటర్ల బోడెన్సీ సరస్సును ఈదిని ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలుగా రికార్డులకు ఎక్కింది. ఈ నేపథ్యంలో 2026 ఉగాది పురస్కారాలకు ఎంపికై ఉగాది రోజున సిఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా కూడా పురస్కారాన్ని అందుకుంది.

## 5ఏళ్ళు గ్రామ పంచాయితీ అభివృద్ధికి బాటలు వేసాం

### - ప్రజా ప్రతినిధులకు అధికారులకు మాజీ సర్పంచ్ జమలమ్మ పెద్దబాబు వెల్లడి

**ఎ కొండూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కేశాతండా (ఎస్టీ మహిళ) గ్రామ సర్పంచ్ జరబల జమలమ్మ పెద్దబాబు దంపతులు 5 సంవత్సరాల గ్రామ పంచాయతీ పరిపాలనపై ఇటు అధికారులతో అటు ప్రజా ప్రతినిధుల ప్రజల సాకారంతో ఎస్టీ గ్రామ పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశామని ఈ సందర్భంగా గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ మాజీ సర్పంచ్ జరబల జమలమ్మ పెద్దబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. 2021లో ఏప్రిల్‌లో గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన ఎస్టీ మహిళ జరబల జమలమ్మకు భర్త పెద్దబాబు గ్రామాభివృద్ధి ప్రజల మౌలిక సదుపాయాల కల్పనలో చేదోడు వాదోడుగా ఉండి నిత్యం తండా గ్రామ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అలుపెరుగని అవిశ్రాంత కృషిని గిరిజనులు ప్రశంసించారు. ఈ 5ఏళ్ల గ్రామ పంచాయతీ పరిపాలన విషయంలో సహకరించిన ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావు (రాడ్డు) మండల పరిషత్ అభివృద్ధి అధికారి డిప్యూటీ ఎంపిడివో ఈవో పిఆర్‌డి గ్రామ పంచాయతీ సెక్రటరీ ఇంకా ఇతర శాఖల అధికారులకు అనధికారులకు మాజీ సర్పంచ్ జరబల జమలమ్మ పెద్దబాబు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## రాజధానిగా అమరావతి చట్టబద్ధతతో

## తెదేపా శ్రేణుల సంబరాలు

**కంచికచర్ల ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** అమరావతి రాజధానిగా చట్టబద్ధత ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో టీడీపీ శ్రేణులు సంబరాలు



చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించిన శాసనసభ బిల్లును ఉభయ సభలకు పంపించడంతో రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడంతో మండల కేంద్రమైన కంచికచర్ల పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోగంటి బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నెహ్రూ సెంటర్లో గురువారం కేక్ కటింగ్ చేసి బాణా సంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ నియోజకవర్గ కమిటీ ఉపాధ్యక్షుడు వేమా వెంకట్రావు పట్టణ పార్టీ అధ్యక్షులు వేమా కిషోర్ ఎంపీటీసీ సభ్యులు నరసింహారావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు నంబూరి నాగేశ్వరావు, ఉపాధ్యక్షుడు, సొసైటీ మాజీ అద్యక్షుడు నంబూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గుత్తా ఓంకార్ , ప్రధాన కార్యదర్శి జానీ, సీనియర్ నాయకులు దాసరి రాము, గ్రంధి దుర్గారావు, తోట లక్ష్మి నరసయ్య, తాడపని ప్రసాదు , బర్రె శంకరావు కోపూరు ఫణి, షేక్ షబ్బీర్ అలీ పాషా, పరిటాల రాము నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉయ్యూరులో హోంగార్డు సుధీర్ దాతృత్వం

**కంకిపాడు ఏప్రిల్2,ప్రభాతవార్త :** కంకిపాడు మండలం కుందేరు గ్రామానికి చెందిన గోగులమూడి సుధీర్ గత15సంవత్సరాలుగా హోంగార్డు విధులు నిర్వహిస్తున్నాడు. ఉయ్యూరు,కంకిపాడు,పెనమలూరు స్టేషన్లలో హోంగార్డుగా పనిచేసిన సుధీర్ చేసేది చిన్న ఉద్యోగమైనతనకున్న దాంట్లో నలుగురికి సాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. గురువారం ఉయ్యూర ులోని లూకస్ అనాథల పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ స్వప్రయోజనాలకే కాక తోటివారికి సహాయపడుతూ సమాజంలో అవసరతలో



ఉన్నవారికి అండగా నిలబడుతూ వారి అవసరాలు తీర్చడానికి తమవంతుగా పూనుకోవాలని తెలిపారు.అనంతరం చిన్నారులకు స్వీట్లు,పండ్లు పంపిణీచేసారు.తనకున్నదాంట్లోనే నలుగురికి సహాయపడుతున్న సుధీర్‌కు పలువురు అభినందనమాలలు వేస్తున్నారు.

## పాలీసెట్ దరఖాస్తు గడువు పెంపు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** పాలిటెక్నికల్ కోర్సుల లో ప్రవేశానికి నిర్దేశించబడిన పాలిసెట్ 2026 కు దరఖాస్తులు దాఖలు చేసుకోవడానికి నిర్దేశించిన గడువును ఈనెల తొమ్మిదో తేదీ వరకు పొడిగిస్తూ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. వాస్తవానికి ఈ నెల నాలుగో తేదీతో గడువు ముగియనున్నది.

ఇంకా దరఖాస్తులు దాఖలు చేసుకునే అభ్యర్థుల సౌకర్యం కొరకు దరఖాస్తు గడువును పెంచారు. మరలా దరఖాస్తు గడువును పెంచేది లేదని అధికారులు స్పష్టం చేశారు. ఆన్లైన్లో దరఖాస్తు దాఖలు తీసుకోవడానికి పాలిసెట్ ఏపీ వెబ్ సైట్ ను సందర్శించాలని కోరారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే రామాంజనేయులు

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. ప్రత్తిపాడు



నియోజకవర్గ రైతులకు, భూ యజమానులకు ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి రైతుకు, భూయజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకంపై రాజకీయాలకు అతీతంగా ఎటువంటి ముద్రలు, చిత్రాలు లేకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన చిత్రం మాత్రమే ఉంటుందని వివరించారు. రైతులకు ఇచ్చే పట్టాదారు పాసుపుస్తకంలో ఎటువంటి తప్పులు లేకుండా ముందస్తుగానే ప్రభుత్వ సూచన మేరకు యంత్రాంగం ఈ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జగనన్న భూహక్కు భూరక్ష పథకం పేరుతో భూములను రీసర్వే చేసి, రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతుల భూములకు సంబంధించి భూహక్కు పత్రం పేరుతో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రాన్ని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని హెచ్చించి పట్టాదారు పాసుపుస్తకంపై ముద్రించి రైతులకు అందించారని విమర్శించారు. వైసిపీ ప్రభుత్వం చేసిన రీసర్వేలో అనేక లోపాలున్నా వాటిని సరిచేయకుండా గాలికి వదిలేసి రైతులను రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఏళ్ల తరబడి తిప్పు కున్నారని గుర్తుచేశారు. దీనితో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో పట్టాదారు పాస్ పుస్తకాల్లోని తప్పులు అలానే ఉండిపోవటంతో రైతులు అనేక ఇబ్బందులకు గురైనారని పేర్కొన్నారు. ఈ పాస్ పుస్తకం ద్వారా భూవివాదాలు తగ్గి, రైతులకు త్వరగా న్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు కూటమి ప్రభుత్వం రైతుల హక్కులను పరిరక్షించేందుకు మరియు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో భూ యజమాని చిత్రంతో, రాజముద్రతో అందిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, పంపిణీ చేసేందుకు రంగం సిద్ధంచేసి, నేరుగా రైతుల చేతికే అందిస్తుందని వివరించారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నార్నె బాబు, గుంటూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు, ప్రత్తిపాడు నియోజకవర్గం మీడియా కన్వీనర్ గింజపల్లి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, గుంటూరు రూరల్ మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరాం ప్రసాద్, మద్ది సాంబశివరావు, మల్లికార్జునరావు, ప్రత్తిపాడు మాజీ జెడ్పిటిసి సభ్యులు డక్కుమళ్ళ భాగ్యరావు, యార్డు మాజీ డైరెక్టర్ కుర్రి పున్నారెడ్డి, కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు, రైతులు, భూయ జమానులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎం ప్రొఫెసర్లకు కేంద్ర పరిశోధక ప్రాజెక్టులు

**మంగళగిరి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన ముగ్గురు ప్రొఫెసర్లకు కేంద్ర ప్రభుత్వ పరిశోధనా రంగ సంస్థల నుంచి రూ.2.88 కోట్ల విలువైన రీసెర్చ్ ప్రాజెక్టులు మంజూరయ్యాయి. ప్రాజెక్టులకు ఎంపికైన ముగ్గురు ఫ్యాకల్టీలు కూడా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్ కు చెందిన వారు కావడం విశేషం. రామానుజన్ ఫెలోషిప్ ఫ్యాకల్టీలుగా పేరున్న డాక్టర్ జి. సోమునాయుడు, డాక్టర్ మనీత్ చెట్రిలకు కేంద్ర ప్రభుత్వంలో ప్రతిష్మాకంగా భావించే అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) ప్రాజెక్టులు మంజూరయ్యాయి. ఒక్కొక్కరికీ రూ.1.19 కోట్ల చొప్పున ఇద్దరికీ కలిపి రూ.2.38 కోట్ల ప్రాజెక్టులు లభించాయి. ఐదేళ్ల వ్యవధిలోగా నిర్దేశించిన పరిశోధనలు పూర్తి చేసి ప్రాజెక్టు వివరాలను వీరు ఏఎన్ ఆర్ ఎఫ్ కు సమర్పించాల్సి ఉంటుంది. అదేవిధంగా యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్ గా ఉన్న డాక్టర్ మంగళంపల్లి కిరణ్ కుమార్ కు డీఆర్డీవో నుంచి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు లభించింది. ఈ ప్రాజెక్టు



కింద విడుదల చేసిన గ్రాంటు విలువ రూ.50 లక్షలు.సీఐడీఆర్ ఫ్యాకల్టీలు ముగ్గరికీ కేంద్ర రీసెర్చ్ ప్రాజెక్టులు దక్కడం పట్ల యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సతీష్ కుమార్, రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపాలు సంతోషాన్ని వ్యక్తం చేసి ప్రొఫెసర్లకు అభినందనలు తెలిపారు.

## శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన కమిటీ ఎన్నికలకు నామినేషన్లు

**తెనాలి టౌన్, ఏప్రిల్2,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని బోస్ రోడ్డు లో వేంచేసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం పాలకవర్గం ఎన్నికలకు మొత్తం 401 నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల కమిటీ అధికారి



సాధు ప్రతాప్ తెలిపారు. నాలుగవ తేదీ శనివారం సాయంత్రం నాలుగు గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణకు అవకాశం ఉందని,5వ తేదీ అభ్యర్థుల స్కూటీని తదుపరి పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామన్నారు. ఈ ఎన్నికలలో నూకల వేణుగోపాలరావు పెండేలా వెంకట్రావు ఇరువర్గాలు ప్రధాన పోటీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికలపై ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగాపట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు ఉప్పల వరదరాజులు మాట్లాడుతూ, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం పాలకవర్గం ఎన్నికలకు సంబంధించి పట్టణ ఆర్యవైశ్యులు ఒక ఏకాభిప్రాయానికి రావాల్సిన అవసరం ఉందని, విభేదాలు వీడి మనమందరం ఐకమత్యంగా ఉన్నప్పుడే మన బలం పెరుగుతుందని, మనమందరం సోదరులాంటి వారమని, మనలో మనకు విభేదాలు ఎందుకని,మన కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు చాలా శక్తివంతమైన దేవతని గత 22 సంవత్సరాలుగా లేని వివాదం నేడు రావటం చాలా బాధాకరమన్నారు మనమందరం సంఘటితముగా ఉంటే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం తరుపున గీతాభవనం, ఆర్యవైశ్య అపర కర్మశాల భవనం,వైశ్య విద్యానిధి హాస్టల్ లాంటి అభివృద్ధి కార్యక్రమాలను మరెన్నో నిర్వహించుకోవచ్చు అని, అదేవిధంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా పొట్టి శ్రీరాములు విగ్రహానికి రాజధాని ప్రాంతంలో స్థలం కేటాయించి 58 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పటం శుభసూచకమని,విభేదాలు మరచి మనమందరం కలిసికట్టుగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

## అమరావతి రాజధానికి చట్టబద్ధత పై ఏఎన్యులో వేడుకలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్2, ప్రభాతవార్త: ఏపి రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ పార్లమెంట్ ఉభయసభలు



ఆమోదించడం పట్ల ఏఎన్యులో గురువారం వేడుకలు నిర్వహించారు. ఉన్నత విద్యామండలి సూచనలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ రాజధాని విషయంలో 5ఏళ్ళు ఎంతో అల్లకల్లోలం అయిందన్నారు. ఆ పరిస్థితుల నుంచి నేడు అమరావతికి చట్టబద్ధత కలగటం అభినందనీయం అన్నారు. తెలంగాణ మాజీ మంత్రి కెటిఆర్ ఏపి రాజధాని ఎంతో ప్రణాళికా బద్ధంగా రానుందని పేర్కొనడం సంతోషంగా ఉంద న్నారు. దీనివల్ల పెట్టుబడులు వస్తాయని, రానున్న రోజుల్లో యువతకు ఉజ్వల భవిషత్ ఉంటుంద న్నారు. ఇన్చార్జ్ రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ఎంతో మంది రైతుల త్యాగఫలం రాజధాని అమరావతి అన్నారు. 1681రోజులు వారు చేసిన ఉద్యమం చరిత్రలో నిలుస్తుందన్నారు. రైతు బిడ్డగా నిద్రలేని రాత్రుల గడిపానని గుర్తుచేసు కున్నారు. కొంతమంది బ్యాడ్ పొలిటీషియన్ల వల్ల రాష్ట్రం విడిపోయిందన్నారు. ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ ఏపి రాజధాని అమరావతికోసం పెద్దాయన ఎంతో కష్టపడ్డారని కొనియాడారు. ఆయన సేవలు నిరంతరం గుర్తుచేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం కృషి వల్ల అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. కొందరు వ్యాక్యానిస్తున్నట్లు ఇంకొక ప్రభుత్వం వచ్చినా బిల్లు పెట్టడం జరుగదన్నారు. విద్యార్థులు రాజకీయ నాయకులు చెప్పేవాటిని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి అకడమిక్ కొ ఆర్డినేటర్ ఆచార్య జి.రోశయ్య, ప్రిన్సిపాల్స్ ఆచార్య సురేష్కుమార్, ఆచార్య వీరయ్య, ఆచార్య తేజోమూర్తి, పాలకమండలి సభ్యులు ఆచార్య సుమంత్కుమార్, సిడిఇ డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు, పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్, యూజి పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.వి.కృష్ణారావు, ఆచార్య వై.అశోక్కుమార్, ఆచార్య మురళీమోహన్, ఆచార్య త్రిమూర్తిరావు, ఆచార్య బ్రహ్మాజీరావు, సిఇ శివప్రసాదరావు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎన్యు పీజీ ప్రవేశాల బ్రోచర్ విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్2, ప్రభాతవార్త:** ఏఎన్యు పరిధిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబందించి అడ్మిషన్ల బ్రోచర్ను బుధవారం వీసి ఆచార్య కె.గంగాధరరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా అడ్మిషన్ల డైరెక్టర్ ఆచార్య పి.బ్రహ్మాజీరావు



మాట్లాడుతూ వర్సిటీలో అందిస్తున్న కోర్సులు విద్యార్థుల భవిష్యత్కు ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్లు పేర్కొన్నారు. సైన్స్ విభాగంలో 25, ఆర్ట్స్ విభాగంలో 33 కోర్సులు, ఎంపిఇడి, ఎంఎస్సీ యోగా కోర్సులు కూడా ఉన్నాయన్నారు. అలాగే యూజి స్థాయిలో ఫైర్ అండ్ సేఫ్టీ కోర్సులు, డిప్లమో ప్రోగ్రామ్లు అందిస్తున్నట్లు వివరించారు. ఇంజనీరింగ్లో కంప్యూటర్ సైన్స్, ఏఐ అండ్ ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి కోర్సులను సెల్ఫ్ సపోర్ట్ కేటగిరిలో అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలను ఏఎన్యు వెబ్సైట్, అడ్మిషన్ల కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

**దూరవిద్య ప్రవేశాల గడువు పొడిగింపు**

ఏఎన్యు దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే పీజీ అడ్మిషన్లకు గడువుతేదీని పొడిగించినట్లు దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చునని వివరించారు. 2026 కాలెండర్ ఏడాదికి పెంచిన గడువును యూజీసి డెబ్ అధికారికంగా పొడిగించినట్లు పేర్కొన్నారు. ఎంబిఏ, ఎంసిఏ కోర్సులతో పాటు పీజీ కోర్సులకు కూడా పెంచిన గడువు అమలులో ఉంటుందన్నారు.

**క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 57మందికి ఉద్యోగాలు**

ఏఎన్యులోని కెమిస్ట్రీ విభాగంలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 57మందికి ఉద్యోగాలు వచ్చాయని కెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు. లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ అనే ఔషద సంస్థలో ఉద్యోగాలు వచ్చాయన్నారు. 166మంది అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరుకాగా వారిలో 57 మందిని ఎంపికచేశారు. 15రోజుల్లో నియామక పత్రాలు అందజేస్తారని వివరించారు. మరో25మంది కూడా షార్ట్లిస్ట్లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య కె.గంగాధరరావు ఇటువంటి క్యాంపస్ ఇంటర్వ్యూలు విభాగాల వారీగా చేపట్టడం అభినందనీయం అన్నారు.

## శాశ్వత రాజధానిగా అమరావతి ఏకగ్రీవం పై హర్షం

### ఆనంద ఉత్సవాల నడుమ అమరావతి ప్రజలు

**అమరావతి,ఏప్రిల్2,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని శాశ్వత రాజధానిగా ఉండేలాశాసనసభలో,పార్లమెంట్లో ఆమోదం తెలిపినందుకు అమరావతి మండల టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆంధ్రప్రదేశ్ 5కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించిన బిల్లుకు దేశమంతా ఏకగ్రీవ మద్దతు లభించింది రాజా అన్నారు. మద్దూర్ రోడ్డు సెంటర్లో టపాసులు కాల్చారు. జై అమరావతి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలా వీరబాబు యాదవ్ మంగిశెట్టి శ్రీనివాసరావు అమరావతి టౌన్ పార్టీ ప్రెసిడెంట్ బూసి నల్లి బోయిన రాజశేఖర్, యాదవ్ నారాయణ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు



## అమరావతికి చట్టబద్ధత పై హర్షం వ్యక్తం చేసిన తెదేపా నాయకులు

**తెనాలి టౌన్ ఏప్రిల్2,(ప్రభాతవార్త):** ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత కల్పించిన శుభ సందర్భంగా మాజీ మంత్రి తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి మార్కెట్ సెంటర్ లోని మున్సిపల్ బిల్డింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వరకు నిర్వహించిన ఈ భారీ ర్యాలీలో నియోజకవర్గము నుండి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రజా రాజధాని అమరావతికి జై కొడుతూ పార్లమెంటులో ఆమోదం పటానికి చొరవ చూపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముఖ్యంగా రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ అమరావతికి జై ఆంధ్రుల రాజధానికి జేజేలు పలుకుతూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. తెదేపా శ్రేణులు తెలుగుదేశం పార్టీ మరియు జాతీయ జెండా లను చేతబట్టి ప్రదర్శనగా పాల్గొన్నారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయము వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ నేడు పార్లమెంటులో ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యంగా అమరావతి ప్రాంత రైతులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని భవిష్యత్తులో అమరావతి భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టటానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు భారతీయ జనతా పార్టీల ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది దేశానికే తలమానికంగా నిలుస్తుందని భవిష్యత్తులో అమరావతి రాజధానిగా ఎంతో వైభవంగా ఉంటుందని ఎవరూ కూడా రాజధానిగా అమరావతిని కదిలించలేని విధంగా నేడు చట్టబద్ధత కల్పించడం ఇది పూర్తిగా ప్రజా విజయమని ప్రజా రాజధానిగా నేడు పూర్తిస్థాయిలో అమరావతికి గుర్తింపు వచ్చిందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. రాజధాని రైతుల కష్టం మహిళల పోరాటం వృధా కాలేదని ఎవరు ఎన్ని రకాలుగా ప్రయత్నాలుచేసినా, రాజధానిగా అమరావతికి కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు కి బాసటగా నిలబడిన అమరావతి రైతులు మహిళలకు నేడు సంతోషకరమైన రోజన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణం మరియు పరిసర గ్రామాల నుండి వేలాదిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా లోకం పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సంఘీభావం తెలిపారు.

## అమరావతి బిల్లుకు ఆమోదం పై జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**తెనాలి టౌన్ ఏప్రిల్2(ప్రభాతవార్త):** ప్రజా రాజధాని అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత లభించటం పై తెనాలి జనసేన పార్టీ కార్యాలయంలో, స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో రాజధాని అమరావతి బిల్లుకు ఆమోదం లభించిన సందర్భంగా దీపాలు వెలిగించి ఆనందాన్ని పంచుకుంటూ ఘనంగా సంబరాలు నిర్వహించారు. ప్రజా రాజధానిగా అమరావతికి జనసేన పార్టీ కట్టుబడి ఉందని, ఆంధ్రుల రాజధాని అమరావతి అనే నినాదంతో జనసేన పార్టీ పలు సందర్భాల్లో తన అభిప్రాయం వెల్లడించిందని రాజధానిగా అమరావతి నిర్ణయాన్ని తమ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వాగతించాలని అందుకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలిపారని పార్టీ శ్రేణులు గుర్తు చేశారు. భవిష్యత్తులో ఎవరు కూడా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని మార్చకుండా నేడు పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందటంపై జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలతో స్థానిక శాసనసభ్యులు మంత్రి నాదెండ్ల మనోహర్



సూచనలతో నేడు పార్టీ కార్యాలయంలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నామని, స్థానిక జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు,మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు ,తెనాలి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు మరియు వీరమహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఏకైక రాజధాని అమరావతి : ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు ఏప్రియల్ 2 (ప్రభాతవార్త) :** ఆంధ్రప్రదేశ్ రాజదాని అమరావతి ఏకైక రాజధానిగా ఉండేందుకు పార్లమెంటులో గురువారం బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా వేమూరులో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో కుటుంబ పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి వేమూరు మెయిన్ రోడ్డు అంబేద్కర్ విగ్రహాల వరకు ర్యాలీ నిర్వహించి స్వర్గీయ నందమూరి తారక రామారావు, మెయిన్ రోడ్డు అంబేద్కర్ విగ్రహాల వరకు ర్యాలీ నిర్వహించి స్వర్గీయ నందమూరి తారక రామారావు, మెయిన్ రోడ్డులో డాక్టర్ బాబు జగ్జీవన్రావ్, అమరావతి పొట్టి శ్రీరాములు, చావలి రోడ్లో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఏకైక రాజధానిగా ఉండే విధంగా కూటమి ప్రభుత్వం ద్వారా పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందింది అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని



అమరావతిని అవహేళన చేస్తూ మూడు రాజధానులు అంటూ మూడు ముక్కల ఆటాడారన్నారు. అటువంటి అరాచక ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పారని గుర్తు చేస్తూ మరియు ఇతర సందర్భాల్లోనూ రాజధాని మార్పు అనే అంశం లేకుండా ఉండేందుకు పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందటం హర్షణీయమని ఆనందబాబు పేర్కొన్నారు. బిల్లు ఆమోదం పొందేందుకు కృషి చేసిన కుటుంబ పార్టీ నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, తూనుగుంట్ల



సాయిబాబా, జనసేన నాయకులు ఊస రాజేష్, బిజెపి సీనియర్ నాయకులు మందా జనార్ధన్, దండే సుబ్బారావు, అమిశెట్టి కిషోర్, బొల్లిముంత నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకరరావు అధ్యక్షతన నియోజకవర్గ బడ్జెట్పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపీడీవోలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ముగిసిన సర్పంచ్ల పాలన..

## నేటి నుండి పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్లు

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల్లో ఒక కీలక అధ్యాయం ముగియనుంది. 2021లో ఎన్నికైన సర్పంచ్ల ఐదేళ్ల పదవీకాలం ఈనెల రెండవ తేదీ అర్థరాత్రితో ముగిసింది. రేపటి నుండి గ్రామపంచాయతీలో ప్రత్యేకాధికారుల పాలన అధికారికంగా ప్రారంభంకానుంది. క్షేత్రస్థాయిలో పరిపాలన ఆగిపోకుండా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూసేందుకు వీలుగా కూటమి ప్రభుత్వం సుమారు 20 రోజుల క్రితమే ముందస్తు కసరత్తు పూర్తిచేసి ఉత్తర్వులు జారీచేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ నియామకాల్లో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లు లేదా ఇతర గెజిటెడ్ అధికారులకు గ్రామ పంచాయతీల బాధ్యతలను అప్పగించారు. దీనివల్ల నేటి నుండి నిధుల విడుదల, చెక్కులపై సంతకం చేసే అధికారం మరియు గ్రామాల్లో పారిశుద్ధం, మంచినీటి సరఫరా వంటి పనుల పర్యవేక్షణ అంతా ప్రత్యేకాధికారుల కనుసన్నల్లోనే జరుగనుంది. గ్రామాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడం వల్ల అభివృద్ధి పనులపై ప్రభావం పడే అవకాశం ఉన్నప్పటికీ, ఎన్నికల నిర్వహణలో ప్రస్తుతానికి సాంకేతిక ఇబ్బందులు నెలకొన్నాయి. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా పనిచేసిన నీలం సాహ్ని పదవీకాలం మొన్నటితో ముగియడంతో ఆ స్థానం ప్రస్తుతం ఖాళీగా ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలన్న లేదా నోటిఫికేషన్ విడుదల చేయాలన్న కొత్త పిఎస్ఈసి నియామకం తప్పనిసరిగా ఉండాలి ప్రభుత్వం త్వరలోనే కొత్త ఎన్నికల కమిషనర్ను నియమించే దిశగా అడుగులు వేస్తుంది కొత్త అధికారి బాధ్యతలు స్వీకరించిన తర్వాతే ఓటర్ల జాబితా రూపకల్పన వార్డుల వారీగా రిజర్వేషన్ల ఖరారు మరియు ఎన్నికల షెడ్యూల్ పై స్పష్టత వచ్చే అవకాశం ఉంది ఇప్పటివరకు రాష్ట్రంలోని గ్రామ పంచాయితీల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధుల పాలనకు బదులుగా ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలోనే పనులు సాగునున్నాయి.

**..గ్రామాల వారీగా ప్రత్యేకాధికారులు..**

అనంతవరప్పాడు గ్రామపంచాయతీకి తహసిల్దార్ క్షమారాణి, సౌపాడు గ్రామ పంచాయతీకి డిప్యూటీ ఎంపీడీవో (జిఎస్ డబ్ల్యుఎస్) సిహెచ్.ఝాన్సీ రాణి, వట్టిచెరుకూరు గ్రామానికి పశు వైద్యాధికారి డాక్టర్ కె.కోటేశ్వరమ్మ, ముట్లూరు గ్రామానికి ఎంపీడీవో ఎం.రమేష్ బాబు, లేమల్లెపాడు గ్రామపంచాయతీకి హౌసింగ్ ఏఈ జె.బాబురావు, పల్లపాడు, యామర్రు గ్రామాలకు మండల విద్యాశాఖాధికారి2 డి.నిర్మల, చమళ్ళమూడి, కాట్రపాడు గ్రామాలకు పశు వైద్యాధికారి డాక్టర్ భవ్యశాంతి, చింతపల్లి పాడు, గారపాడు




గ్రామ పంచాయతీలకు మండల వ్యవసాయాధికారి సిహెచ్. సునీత, కారంపూడిపాడు, పుల్లడిగుంట గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో జ్యోతి, కొర్నెపాడు, వింజనంపాడు గ్రామ పంచాయతీలకు పంచాయతీరాజ్ ఏఈ బి.కిషోర్ బాబు, కుర్నూతల, కోవెలమూడి గ్రామ పంచాయితీలకు గుంటూరు డిఎల్ పీఓ కె.శ్రీనివాసరావు లను జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. నేటి నుండి వీరు ఆయా పంచాయితీల్లో విధులు నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు గ్రామపంచాయతీలలో ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగాతాయి.

## కెఎల్యులో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

**తాడేపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** కెఎల్యులో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సును గురువారం ఘనంగా ప్రారంభిం చారు. సుస్థిర,స్మార్ట్ టెక్నాలజీల కోసం అధునాతన ఫంక్షనల్ మెటీరియల్స్,క్వాంటం సైన్సెస్ (ఎఫ్ఎంక్యూ ఎస్ఎస్టి - 2026) అనే పేరుతో గురువారం నుండి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సుకు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు,విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ప్రపంచ సుస్థిరత సవాళ్ళకు వినూత్న పరిష్కారాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించగా,కెఎల్ వర్సిటీ ప్రొ చాన్సలర్ డాక్టర్ కె.ఎస్.జగన్నాధరావు, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ లు



గౌరవాతిధులుగా హాజరయ్యారు.భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.స్వప్న అధ్యక్షోప న్యాసం చేశారు.అనంతరం సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం.వి.వి.కె.ఎస్.ప్రసాద్ సదస్సుపై విద్యార్థులకు అతిథులకు అవగాహన కల్పించారు.సదస్సు సహ కన్వీనర్లు డాక్టర్ షేక్ బాబు,డాక్టర్ ఎం.జ్ఞాన కిరణ్, విభాగాచార్యులు, పరిశోధనా విద్యార్థులు కూడా ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని సదస్సు విజయవంతమైన నిర్వహణకు గణనీయంగా తోడ్పడ్డారు.

## రాజకీయ పరిజ్ఞానం లేని జగన్: ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** 2019 ఎన్నికలలో అమరావతి రాజధానిగా ఉంటుందని జగన్ హామీ ఇచ్చారు..మాటతప్పి మూడు రాజధానుల అంశం తెరమీదకు తెచ్చి రాజధాని లేకుండా చేశారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. .మొదటి నుంచి అమరావతికి అనుకూలమని తన స్వలాభం, స్వార్ధం కోసం జైజైలు చెప్పిందన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా జగన్ మాట్లాడారన్నారు. జగన్ వ్యంగ్యంగా ఏపీ రాజధాని మావిగన్ అంటున్నారని, రాజకీయ పరిజ్ఞానం లేని నాయకుడు జగన్ అని కన్నా దుయ్యబట్టారు. మాటలతో ఆంధ్రరాష్ట్ర ప్రజలను ఇప్పటివరకు జగన్ మోసగించారని, ఆంధ్ర ప్రజలకు అమరాతి రైతులకు జగన్ క్షమాపణ చెప్పాలన్నారు.



విశాఖపట్నం రాజధాని చేసేందుకు ప్రయత్నించారన్నారు. .ఉత్తరాంధ్ర లో వైసీపీ నాయకులు అరాచకాలకు తెరతీశారన్నారు. కూటమి అమరావతి రాజధాని అంటూ ఎన్నికలలోకి వెళ్లటం జరిగిందని, .రాష్ట్రం అంతా కూటమికి అమరావతి రాజధానిగా చట్టబద్దత కోసం విశేష కృషి చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు అభినందనలు అని తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## గ్రామీణాభివృద్ధిలో కోఆపరేటివ్ సొసైటీల పాత్ర కీలకం : కన్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో దూళిపాళ్ళ ది ఆంధ్ర బ్యాంకు రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ సొసైటీ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ,. జీడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధిలో కోఆపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకం అన్నారు. సొసైటీ ప్రతినిధులు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. సొసైటీలో బకాయిలు త్వరగా చెల్లించేలా చూసి అభివృద్ధి పథంలో నడిపించమని సహకారం సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు.



# వంద రోజుల్లో ..
# 100 తరగతి గదుల నిర్మాణ పనుల పూర్తికి కలెక్టర్ ఆదేశం

**నరసరావుపేట, మార్చి 2, ప్రభాతవార్త :** జిల్లాలో "మనబడి మన భవిష్యత్" కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యా శాఖ అధికారి, ఎం.ఈ.ఓలు, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ, జిల్లాలో మరమ్మతులు అవసరం తక్కువగా ఉండిన పాఠశాలలు, త్వరగా అందుబాటులోకి వచ్చే తరగతి గదులు మరియు టాయిలెట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి "100 రోజులు - 100 తరగతి గదులు" గా నామకరణం చేస్తూ జూన్ 13న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయిన తరగతి గదులు, మరుగు దొడ్లకు మొదటిప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నచోట మరియు అత్యవసరంగా మరమ్మతులు అవసరమైన జిల్లా పరిషత్ హైస్కూళ్ల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షి ంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె. రామారావు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**చిలకలూరిపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** పట్టణంలోని కోమరవల్లిపాడు, పాటిమీద వెలసిన శ్రీశ్రీశ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి పునః ప్రతిష్ఠా దశమ వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా



బుధవారం స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.

**పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి వెంకటకుమారి:** ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకట కుమారి గారు పాల్గొన్నారు. వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఆమెకు ఘనస్వాగతం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తుల కోలాహలం ఉదయం నుండే భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. కళా ప్రదర్శనలు పల్లకీ ఉత్సవం వార్షికోత్సవాల్లో భాగంగా శ్రీ వీరభద్రస్వామి కళాకారులచే వీరభద్రస్వామి ఖడ్గాలు, కళా ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాత్రికి స్వామివారి రథ మహోత్సవం, పల్లకీ ఊరేగింపు అత్యంత శోభాయమానంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగభైరు బ్రహ్మానందం

**చిలకలూరిపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** శ్రీశైలం కాకతీయ అన్న సత్ర సంఘం అధ్యక్షునిగా చిలకలూరిపేట నియోజక వర్గానికి చెందిన నాగభైరు బ్రహ్మానందం ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మానందంను ఎమ్మెల్యే పుల్లారావు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.,



## అమరావతికి ఆమోదముద్ర ఆంధ్రులకు దక్కిన గౌరవం : డీసీసీబీ మక్కెన

**వినుకొండ,ఏప్రిల్2,ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధానిగా అమరావతిని పటిష్టం చేయాలనే బలమైన సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రవేశపెట్టిన చట్ట



సవరణ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం,పార్లమెంటు ఉభయ సభల నుండి చట్టపరమైన ఆమోదముద్ర లభించడం ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది. బుధవారం లోక్‌సభలోనూ,గురువారం రాజ్యసభలోనూ ఈ బిల్లు విజయవంతంగా ఆమోదం పొందడంతో అమరావతికి రాజ్యాంగబద్ధమైన గుర్తింపు లభించింది. ఈ శుభసందర్భాన్ని



పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,చీఫ్‌విప్ జీ.వీ పిలుపు మేరకు వినుకొండ పట్టణంలో కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు అత్యంత ఉత్సాహంతో భారీ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ప్రదర్శనలో నాయకులు జాతీయ జెండాలను చేతబూని జై అమరావతి జై జై అమరావతి అంటూ మిన్నంటేలా నినదించారు. మార్గమధ్యలో ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ అమరావతికి ఆమోదముద్ర లభించడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి అమరావతి నగరం ఒక కేంద్రబిందువుగా నిలుస్తుందని ఆకాంక్షించారు. రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా వేలాది ఎకరాల భూములను త్యాగం చేయడం ప్రపంచ చరిత్రలోనే అరుదైన విషయమని వారి త్యాగానికి నేడు గౌరవం దక్కిందని ఆయన కొనియాడారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిల్లును ఆమోదించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి,మద్దతు తెలిపిన పార్లమెంటు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడునాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మల్లికార్జునరావు పేర్కొన్నారు.

# యడ్లపాడులో నేటి నుంచి 23వ జాతీయస్థాయి నాటికల పోటీలు

**-పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహణ**
**-3రోజుల పాటు కళల సందడి**
**-పోటీలకు సర్వసిద్ధం**

**యడ్లపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** పుచ్చలపల్లి సుందరయ్య జాతీయ స్థాయి 23వ నాటికల పోటీలకు సర్వం సిద్ధంమైంది. నాటక రంగ ప్రయోగానికి అన్వయించి చూపిస్తున్నారు యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం నిర్వాహకులు. కేవలం లైట్లు వేసి, మైకులు అమర్చి వేదికను సిద్ధం చేయడంతో తమ బాధ్యత ముగిసిందని వారు భావించరు. డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు నేతృత్వంలో ఇక్కడ సాగే నిర్వహణ తీరు ఒక కార్పొరేట్ సంస్థను తలపిస్తుంది. నాటక ప్రదర్శనకు ముందే తెర వెనుక జరిగే సన్నాహాలు, సమయపాలనపై తీసుకునే శ్రద్ధ ఈ పరిషత్తును మిగిలిన వాటికంటే భిన్నంగా నిలబెడుతున్నాయి. వేదిక మీద కళాకారులు మెరవాలంటే, వేదిక వెనుక అంకితభావంతో కూడిన



శ్రమ ఉండాలనే నినాదాన్ని వారు అక్షరాలా నిజం చేసి చూపిస్తున్నారు. సామాన్యులే తీర్పు దారులు.. అసామాన్యమైన శిక్షఈ పోటీల్లో మరో అద్భుతమైన ప్రత్యేకత ఏమిటంటే, తీర్పు చెప్పే విషయంలో అనుసరించే ప్రజాస్వామ్య పద్ధతి. సమాజంలోని వివిధ వర్గాల వారైన వైద్యులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, గృహిణులతో కూడి 18 మంది న్యాయనిర్ణేతలుగా ఎంపిక చేయడం ఒక వినూత్న ప్రయోగం. కేవలం వారిని కుర్చీల్లో కూర్చోబెట్టడమే కాకుండా, నాటకంలోని లోతుపాతులను ఎలా విశ్లేషించాలో, కళాకారుల ప్రతిభను ఎలా అంచనా వేయాలో ముందురోజు వారికి నిష్ణాతులచే ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇది కళను గౌరవంగా నిలబెట్టే ఒక సామాజిక వ్యవస్థను నిర్మించడం. అభినయ వేదికపై.. సుందరయ్య ఆశయాలుపుచ్చలపల్లి సుందరయ్య అంటే కేవలం ఒక సిద్ధాంతమో, పుస్తకమో కాదు.. అదొక ఆచరణాత్మక జీవన విధానం. ఈ సత్యాన్ని అక్షరాలా అమలు చేస్తూ, తెలుగు రాష్ట్రాల్లోనే మరెక్కడా లేని విధంగా ఆయన పేరిట నాటక కళను బ్రతికిస్తున్నారు యడ్లపాడు వాసులు. కళ కేవలం వినోదం మాత్రమే కాదు, సామాజిక చైతన్యానికి అస్త్రమని నమ్మిన వారి సంకల్పమే పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం. గత 23 ఏళ్లుగా సాగుతున్న ఈ ప్రస్థానం వెనుక రంగస్థల, సినీ నటుడు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు కృతనిశ్చయం ఉంది. ఆయన సారథ్యంలో సరికొత్త ప్రయోగాలతో ఈ వేదిక నేడు



జాతీయస్థాయి గుర్తింపును సంతరించుకుని రేపటి తరానికి ఈ వేదిక ఒక భరోసాను కల్పిస్తోంది. తొలిరోజు ప్రదర్శన వివరాలు...స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం ఆధ్వర్యంలో 23వ జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గురువారం అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక పుచ్చలపల్లి కళా ప్రాంగణంలో ఏప్రిల్ 3న శుక్రవారం రాత్రి 7 గంటలకు వీరన్నపాలెం(కళానికేతన్) వారి దీపం కింద చీకటి నాటిక, 8గంటలకు సినీనటులు ఉప్పులూరి సుబ్బరాయశర్మకు పుచ్చలపల్లి సుందరయ్య-2026 కళా పురస్కారం ప్రదానం, రాత్రి 9గంటలకు విశాఖపట్నం(చైతన్య కళాస్రవంతి) వారి (అ) సత్యం నాటిక, రాత్రి 10 గంటలకు కాకినాడ (బీవీకే క్రియేషన్స్) వారి కన్నీటికి విలువెంత నాటిక ప్రదర్శితమవుతాయి. ముఖ్యంగా కన్నీటికి విలువెంత నాటికలో ఏడుగురు మహిళా కళాకారిణులు నటించడం నాటక చరిత్రలోనే ఒక రికార్డుగా నిలవనుంది.

## చెన్నకేశవుని సేవలో జూలకంటి గౌతమ్‌రెడ్డి

**మాచర్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** పల్నాడు ప్రజల ఆరాధ్యదైవం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్‌రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు ఆయనను పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న స్వామివార్ల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కొమెర అనంతరాములు, ఈవో సైదయ్య, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రవాణాశాఖ అధికారుల ప్రత్యేక డ్రైవ్

**-7 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు అధికారి సంజీవ్ కుమార్ వెల్లడి**

**నరసరావుపేట క్రైమ్,ఏప్రిల్ 2, ప్రభాతవార్త** ::కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు పల్నాడు జిల్లా రవాణాశాఖ అధికారి జి. సంజీవ్ కుమార్ తెలియజేసారు. రవాణా కమిషనర్ ఆదేశాల ప్రకారం జిల్లాలో ప్రయాణికుల భద్రత నిర్ధారించడం మరియు అమర్చిన సీటు ప్రయాణికులు బయటకు వెళ్లకుండా అడ్డుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఉల్లంఘనలు గుర్తించిన సంబంధిత అధికారులు 7 బస్సులపై కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు లక్ష రూపాయల



మోటార్ వాహన చట్టం నిబంధనలను కఠినంగా అమలు చేయడం కోసం ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ డ్రైవ్లో భాగంగా తుమ్మల చెరువు టోల్ ప్లాజా మరియు సాగర్ చెక్ పోస్ట్ వద్ద మోటార్ వాహన అధికారులు గత వారం రోజులుగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తనిఖీ సమయంలో కొన్ని కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులు అత్యవసర ద్వారం వద్ద సీట్లు అమర్చడం ద్వారా భద్రతా నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడిన సమయాల్లో ప్రధాన ద్వారం వద్ద జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బస్సులను తదుపరి చర్యల నిమిత్తం మాచర్ల మరియు పిడుగురాళ్ల అర్.టి.సి డిపోల వద్ద ఉంచారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్లు కొనసాగుతాయని తెలిపారు. వాహన యజమానులు తప్పనిసరిగా మోటార్ వాహన చట్టం నిబంధనలను పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక డ్రైవ్ లో పోలీస్ శాఖ మరియు విపత్తుల శాఖ అధికారులు కూడా పాల్గొన్నారని జిల్లా అధికారి సంజీవ్ కుమార్ తెలియజేసారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి: ఎంఈవో నాగరత్నం

యడ్లపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, అన్ని రంగాల్లోనూ ఉత్సాహంగా పాల్గొన్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) ఎం.వి. నాగరత్నం పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని జాలాది మండల పరిషత్ ఏఏ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన సూచించారు. అనంతరం 202526 విద్యా సంవత్సరంలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు నిర్వహించిన వివిధ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు (తరగతికి ముగ్గురు చొప్పున) బహుమతులు అందజేసి ప్రశంసించారు. గ్రామస్తులు కర్రా అరుణ్ కుమార్ ఆర్థిక సహకారంతో ఈ బహుమతులను విజేతలకు అందజేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. పాఠశాల



ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు .ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయురాలు టి లక్ష్మీతులసి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రత్నకుమారి, జగ్గాపురం స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ ఉషశ్రీ, గ్రామ పెద్దలు అల్లు ప్రసాద్, కంభంపాటి సీతారామయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ధర్నా

**నరసరావుపేట టౌన్, మార్చి 2, ప్రభాతవార్త :** తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ధర్నా చేపట్టారు. హైయ్యర్ పెన్షన్ సమస్యలు పరిష్కరించాలి, హైదరాబాద్ బర్కత్పురా నుండి పియఫ్ కార్యాలయాన్ని విజయవాడకు తీసుకురావాలి తదితర డిమాండ్ లను



పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ సభ్యులు డిపిటీఓ అజిత కుమారి కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు ఎం మస్తాన్ రావు బిఎస్ఎన్ సింగ్, ఐ ప్రభాకర్ వైవిరెడ్డి, ఎం ఆర్ కే రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళ

**రొంపిచర్ల, ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** మండలంలోని అలవాల, అచ్చయ్యపాలెం గ్రామాల శివారున మృత్యుంజయపురంలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. స్వామి వారిని ప్రత్యేకంగా, అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, పరిసర గ్రామస్తులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మహిళలు ఆలయ ఆవరణలో పొంగళ్ళు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## రగ్బీ క్రీడలకు ఎంపికైన విక్టరీ విద్యార్థులు

నకరికల్లు, మార్చి 2 ప్రభాతవార్త : :గుంటూరు జిల్లాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పల్నాడు జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్వంలో మార్చి 31న జిల్లా స్థాయి రగ్బీ క్రీడలకు స్థానిక విక్టరీ డిగ్రీ కాశాశాల విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ పి. వేణు గోపాల్ గురువారం తెలిపారు. బాలికల విభాగంలో తమ కళాశాలకు చెందిన కె. శ్రీలక్ష్మి, బి.శైలజ, టి. గంగా భవాని, ఆర్. స్పందన, పి. లక్ష్మీ తిరుపతమ్మ, బాలుర విభాగంలో బి. నవీన్ కిషోర్, ఎ.కార్తిక్, బి. నరేష్, జీ.తిరుపతిరావు లు పల్నాడు జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపిక విద్యార్థులు కర్నూల్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఏప్రియల్ 5వ తారీఖున రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులనుకళాశాల ఛైర్మన్ అండ్ కరెస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, కళాశాల డైరెక్టర్ మైనేడి. శ్రీనివాసరావు, వ్యాయామాధ్యాపకులు అనిల్, శ్యామా, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# బీసీ వర్గీకరణలో విప్లవాత్మక మార్పు అవసరం

## -డా మానేపల్లి వి.వి.ఎస్.ఎన్. మూర్తి



**అమరావతి/విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఎంబీసీలకు ప్రత్యేక గుర్తింపు కల్పిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికలు 2026లో ఏబిసిడిఇఎఫ్ వర్గీకరణ విధానం అమలు చేయాలంటూ వినతిపత్రాన్ని బీసీ వర్గీకరణపై ఉన్నత స్థాయి కమిటీ గౌరవ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అత్యంత వెనుకబడిన కులాల సమాఖ్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా మానేపల్లి వివిఎస్ఎన్ మూర్తి అందించారు. అనంతరం మూర్తి మాట్లాడుతూ, ప్రస్తుతం అమలులో ఉన్న బీసీ వర్గీకరణలో ఉన్న లోపం వల్ల బీసీలలోనే తీవ్ర అసమానతలు కొనసాగుతున్నాయని, కొంతమంది వర్గాలు ఎక్కువ ప్రయోజనాలు పొందుతుండగా, అత్యంత వెనుకబడిన వర్గాలు ఇంకా వెనుకబడే పరిస్థితి నెలకొందని, అందువల్ల ఎంబీసీలను ప్రత్యేకంగా గుర్తించి, వాటిని ఎఫ్ కేటగిరీగా చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో బిసి కులాల జేఏసీ ఛైర్మన్ డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని సమగ్ర నివేదికను అందజేశారు.

# పరిపూర్ణ బాలల ఆశ్రమానికి కూలర్ వితరణ




**తిరువూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని బైపాస్ రోడ్‌పై సూర్యా రెస్టారెంట్ సమీపంలో ఉన్న పరిపూర్ణ బాలల ఆశ్రమంలో సేవా కార్యక్రమం హృదయాలను హత్తుకుంది. తిరువూరు మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్ గౌరిశ్వరి ఆశ్రమంలోని చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కూలర్‌ను వితరణగా అందించారు. ప్రస్తుతం ఎండాకాలం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఆశ్రమంలో నివసిస్తున్న చిన్నారులు వేడిమిని తట్టుకోవడం కష్టంగా మారింది. ఈ పరిస్థితిని గుర్తించి చల్లని వాతావరణం కల్పించాలనే మంచి ఉద్దేశంతో ముందుకొచ్చి కూలర్‌ను అందించడంతో చిన్నారులు ఎంతో ఆనందంగా సౌకర్యంగా ఉండ గలుగుతున్నారని ఆశ్రమ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు (అభి) మరియు వరలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. చిన్నారుల ఆరోగ్యం సౌకర్యం పట్ల చూపిన శ్రద్ధకు ఎస్ఐ గౌరిశ్వరికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని మరింత మంది సేవా భావంతో ముందుకు రావాలని ఆశిస్తున్నామన్నారు.

# రైతులకు సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకు రండి

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల,ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** వ్యవసాయం లేదా భూములకు సంబంధించి రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని వేమూరు మండలం బలిజేపల్లి గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ రికార్డులను పరిశీలించి, రీ సర్వే



పురోగతిపై ఆరా తీశారు.

**అధికారులకు కీలక ఆదేశాలు..**

భూముల రీ సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కాగా పూర్తి చేయాలని తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో రీ సర్వే ఎంతవరకు వచ్చింది? ఇంకా ఏవైనా పెండింగ్‌లో ఉన్నాయా? అని వి.ఆర్.ఓను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పి.సాంబశివరావు, ఎం.ఆంజనేయులు అనే రైతుల భూములకు సంబంధించి మొబైల్ యాప్‌లో నమోదైన వివరాలను స్వయంగా పరిశీలించారు.

**రైతులతో ముఖాముఖి..**

ఈ సందర్భంగా కలెక్టర్ నేరుగా రైతులతో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

"మీకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందాయా? అందులో వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయా? భూమి కొలతల్లో ఏమైనా తేడాలు వచ్చాయా? రీ సర్వే కోసం అధికారులు ఎవరైనా డబ్బులు అడిగారా?" అని ఆయన ఆరా తీశారు. దీనికి రైతులు స్పందిస్తూ.. రీ సర్వే వల్ల తమకు మేలు జరిగిందని, మ్యాప్‌తో సహా సరిహద్దులు స్పష్టంగా గుర్తించారని తెలిపారు. ఒక్క పైసా కూడా ఎవరికీ ఇవ్వలేదని, గ్రామంలో తాగునీటి సమస్య లేదని వివరించారు.

**అక్కడికక్కడే పరిష్కారం**

తనిఖీ సమయంలో తన వద్ద ఆధార్ కార్డు లేదని ఓ వృద్ధురాలు కలెక్టర్‌కు విన్నవించుకోగా, ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే ఆమెకు కొత్త ఆధార్ కార్డు ఇప్పించాలని అక్కడే ఉన్న డిజిటల్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ బి.శ్రీదేవి, తహశీల్దార్ బి.సుశీల, వి.ఆర్.ఓలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధానిగా చట్టబద్ధకు ఆమోదం



**బాపట్ల, ఏప్రిల్2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధమైన ఆమోదం లభించిన నేపథ్యంలో, ఆ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం సంబరాలు మిన్నంటాయి. మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యుత్ కాంతుల్లో మెరిసిన కార్యాలయంరాజధాని ఆమోదం పొందిన వేళ బాపట్ల మున్సిపల్ కార్యాలయం కొత్త శోభను సంతరించుకుంది. కార్యాలయ ప్రాంగణాన్ని అందమైన రంగవల్లులతో అలంకరించగా, భవనం విద్యుత్ దీపాల కాంతులతో ధగధగలాడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బాణాసంచా ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం సిబ్బంది అంతా కలిసి కేక్ కట్ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. అమరావతి రాజధానిగా చట్టబద్ధ ఆమోదం పొందడం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల చిరకాల ఆకాంక్షలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర చరిత్రలో ఒక కీలక ఘట్టమని ఆయన అభివర్ణించారు. మేనేజర్ మూకిరి చంద్రమోహన్ మాట్లాడుతూ రాజధాని అభివృద్ధి రాష్ట్ర ప్రగతికి ఇంజిన్‌గా మారుతుందని, ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా ఇది ఒక చారిత్రక అడుగు అని తెలిపారు. ఈ విజయాన్ని ప్రతి ఒక్కరూ వేడుకగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి ఎస్. మల్లిఖార్జున్ రావు, స్వర్ణ వార్డు మరియు సచివాలయాల మేనేజర్ కె. రాధ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ షేక్ ఇమామ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి.హెచ్. కరుణ, ఇతర పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటిజం కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించండి

## అధికారులను ఆదేశించిన బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల, ఏప్రిల్2, ప్రభాతవార్త;** జిల్లాలో ఆటిజంతో బాధపడుతున్న చిన్నారులు, విభిన్న ప్రతిభావంతులకు మెరుగైన వైద్యం, విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆటిజం సెంటర్లను తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు.గురువారం ఆయన స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటిజం సెంటర్, భవిత కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మతిస్థిమితం లేని వారు 3,394 మంది, ఆటిజంతో బాధపడుతున్న వారు 79 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరికి జీవన నైపుణ్యాలు నేర్పడం, వారికి అవసరమైన వైద్యం, విద్యాబుద్ధులు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కేంద్రాలను మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా కేంద్రాలను తీర్చిదిద్దాలని, తల్లిదండ్రుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజలకు అందుబాటులోకి సామాజిక మరుగుదొడ్లు..అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సామాజిక మరుగుదొడ్ల భవన సముదాయాన్ని కలెక్టర్



పరిశీలించారు. స్వచ్ఛ ఆంధ్ర, డీఎంఎఫ్ నిధులతో నిర్మించిన ఈ మరుగుదొడ్లను కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి శ్రీనివాస్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, సమగ్ర శిక్షా అభియాన్ సలహాదారులు రాంకమల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## చెరుకుపల్లిలో ఖాదర్ ఖాన్ సెంటర్‌కు రాని ఆర్టీసీ బస్సులు

# అవస్థలు పడుతున్న ప్రయాణీకులు

**చెరుకుపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** తెనాలి నుండి చెరుకుపల్లి వస్తున్న ఆర్టీసీ బస్సులు గ్రామంలోని ఖాదర్ ఖాన్ సెంటర్ వరకు రాకపోవడం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెనాలి నుండి చెరుకుపల్లి వరకు వస్తున్న ఆర్టీసీ సర్వీస్ బస్సులు అంబేద్కర్ సెంటర్లోనే రివర్స్ చేసుకొని వెళ్ళిపోతుండటం పట్ల గ్రామంలోని తాసిల్దార్ కార్యాలయం,ఖాదర్ ఖాన్ సెంటర్, కొత్తపేట వెళ్లే ప్రయాణికులు రెండు కిలోమీటర్లు వరకు దూరం నడవలేక అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ ప్రయాణం అంటేనే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఒకప్పటి అర్థానికి నేడు ఆర్టీసీ డ్రైవర్లకు తూట్లు పొడుస్తున్నారు. అంబేద్కర్ సెంటర్లో బస్సు వెనక్కి మళ్లించుకుని వెళ్ళిపోతుండడం పట్ల గ్రామంలోని పలుచోట్ల నుండి ప్రయాణికులు కాలినడకన దూరం నడుచుకుంటూ ఎండనక వాననక అవస్థలు పడుతూ అంబేద్కర్ సెంటర్ వరకు రావాల్సింది పరిస్థితి నెలకొంటుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు అంబేద్కర్ సెంటర్లో ఆర్టీసీ బస్సులు రివర్స్ చేసుకోవడం వలన అప్పుడప్పుడు తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతూ వాహందారులు, ప్రయాణికులు సైతం



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెనాలి నుండి వచ్చే ఆర్టీసీ బస్సులను చెరుకుపల్లి కొత్తపేట వరకు కొనసాగించి అక్కడ విశాలంగా ఉన్న రోడ్డు పై రివర్స్ చేసుకోవడం వల్ల ప్రయాణికులకు ఉపయోగకరంగాను మరియు సెంటర్లో కొంతమేరకు ట్రాఫిక్ సమస్యను అధికమించినట్లుగాను ఉంటుందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తెనాలి నుండి వచ్చే ఆర్టీసీ బస్సు సర్వీస్ చెరుకుపల్లి కొత్తపేట వరకు కొనసాగించాలని ప్రజలు, ప్రయాణికులు ,విద్యార్థినీ విద్యార్థులు, వృద్ధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధాని : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** చారిత్రక నేపథ్యం ఉన్న బౌద్ధ పుణ్యక్షేత్రం అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించడం అభినందనీయమని



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. రాజధాని ప్రకటన వెలువడిన వేళ, స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య..రాజధాని ప్రకటనతో విద్యార్థులు పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, సంబరాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు జై అమరావతి అంటూ నినాదాలు చేస్తూ, ప్లకార్డులతో హోరెత్తించారు. ఆకాశంలోకి బెలూన్లను వదిలి తమ హర్షాతిరేకాలను చాటుకున్నారు. చరిత్రలో చిరస్థాయిగాఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అమరావతిని రాజధానిగా ప్రకటించడం ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు. "ఢిల్లీకి ఏ తరహా చారిత్రక నేపథ్యం ఉందో, అమరావతికి కూడా అటువంటి ప్రత్యేకత ఉంది. ఇది ఆంధ్రుల కలల సాకారం. రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం, అసెంబ్లీలో ఆమోదం పొంది కేంద్రం ముద్ర వేయడం



అభినందనీయం" అని కలెక్టర్ కొనియాడారు. రాజధాని అమరావతి ఎకనామిక్ జోన్‌లో బాపట్ల జిల్లా ఉండటం మనందరికీ గర్వకారణమని, సీఆర్డీఏ పరిధిలో జిల్లాలోని ఒక నియోజకవర్గం ఉండటం వల్ల మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాజధాని ప్రకటనపై జిల్లా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్ సింగ్, జిల్లా క్రీడ ప్రాధికార సంస్థ అధికారి శ్రీనివాస్, సమగ్ర శిక్షా అభియాన్ రాష్ట్ర సలహాదారులు రాంకమల్, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు ఘన సన్మానం

**నిజాంపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** సర్పంచ్‌ల పదవీకాలం ముగియటంతో మండలంలోని 15 పంచాయితీల సర్పంచ్‌లను కూటమి నాయకులు, గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. మండలంలోని ఆముదాల



పల్లిలో సర్పంచ్ జయలక్ష్మీ దంపతులను జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అడవులదీవిలో సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావును కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. గ్రామాలఅభివృద్ధికి వారు చేసిన కృషిని అభినందించారు.

# రేపల్లెలో జై అమరావతి సంబరాలు

**రేపల్లె, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని స్థిరపరుస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందినదంటే రైతుల త్యాగాలకు లభించిన చారిత్రక విజయమని రేపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు.గురువారం రేపల్లె పట్టణంలో ఆం ధ్రుల ఆత్మగౌరవానికి, శాంతియుత పోరాటానికి లభించిన గౌరవంగా భావిస్తూ జై అమరావతి



నినాదాలు మిన్నంటాయి.ర్యాలీ నిర్వహించారు.స్వర్గీయ ఎన్టీరామారావు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ అమరావతికి కేంద్ర చట్టబద్ధత లభించినందున భవిష్యత్‌లో ఎవరూ మార్చలేని శాశ్వత రాజధానిగా అమరావతి నిలుస్తుందని చెప్పారు.రైతుల సుదీర్ఘపోరాటం,మహిళల దీక్షలకు తగిన ఫలితం లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.వి.నాగేశ్వరరావు,కె.రాము,డొక్కు శ్రీనివాసరావు,పి.గౌరీరామ కుమారి,ల్యాబ్ కిషోర్,గుర్రం మురహరిరావు,పంతగాని మురళీధరరావు, మేకా రామకృష్ణ,బిజెపి,జనసేన పార్టీల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయానికి అమరావతి శోభ

**భట్టిప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం గురువారం రాత్రి విద్యుత్ దీపాల కాంతులతో శోభాయమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో సాతులూరి వెంకట రమణ మాట్లాడుతూ అమరావతి రాజధానికి చట్టబద్ధత లభించడం వలన అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.మండల పరిషత్ కార్యాలయం ఎదుట రంగవల్లులను తీర్చిదిద్ది సంతోషాన్ని వెలుబుచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



# టిడి జనార్ధన్ నాయకత్వం ఆదర్శనీయం

**విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న టి.డి.జనార్ధన్ నాయకత్వం పార్టీలోని ప్రతి కార్యకర్తకు, నాయకుడికి ఆదర్శమని మాజీ సైనికుడు, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సురేంద్రబాబు అన్నారు. టి.డి జనార్ధన్ 69వ జన్మదిన సందర్భంగా సమతా సైనిక్ దళ్ టీం ఆధ్వర్యంలో గన్నవరం విమానాశ్రయం నుండి కేసరపల్లి పంచాయతి ఆఫీసు వరకు గురువారం వందలాది మంది అభిమానులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి జనార్ధన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.



# అమరావతి రాజధానిగా ఆంధ్ర ప్రజల కల సహకారమైనది

## -చెరుకుపల్లి మండల కూటమి నాయకులు

**చెరుకుపల్లి ,ఏప్రిల్2, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా అమరావతి బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందిన నేపథ్యంలో చెరుకుపల్లి మండలంలో కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. గత పది సంవత్సరాలుగా సొంత రాజధాని లేక అసంతృప్తిగా ఉన్న తెలుగు ప్రజలకు పార్లమెంటు ఆమోదంతో ఆనందం వెల్లివిరిసింది. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంలో మూడు ముక్కలాట రాజకీయాలు చేసి ప్రజలను ఏ మార్చారని కూటమి నాయకులు విమర్శించారు. ఇప్పటికీ ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని ఉద్దేశంతో జగన్ లేనిపోని అవస్తవాలను వల్లివేస్తున్నారని ఇకనైనా అటువంటి ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. అమరావతి రైతులు 1691 రోజులు నిరవధికంగా చేపట్టిన ఆందోళన కారణంగానే నేడు ప్రజా రాజధాని ఆమోదం పొందిందని టిడిపి సీనియర్ నాయకులు ఎంఆర్కే మూర్తి అన్నారు. రాజధానితోపాటు ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తుందన్న విషయాన్ని ప్రతిపక్షాలు ఇప్పటికైనా కళ్ళతో చూడాలని పలువురు టిడిపి నాయకులు సూచించారు. ప్రజా రాజధానిగా అమరావతి పార్లమెంటు ఆమోదం పొందటం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కూటమి అధినేతలకు కూటమి శ్రేణులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చెరుకుపల్లి సెంటర్లో బాణాసంచా తేల్చి, మిఠాయిలు పంచారు.

# ప్రజల సంక్షేమంతో సంతృప్తి

**భట్టిప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ఐదేళ్ళ పదవీ కాలంలో ప్రజల సంక్షేమానికి పాటుపడిన సంతృప్తి మిగిలిందని సర్పంచ్,ఉపసర్పంచ్‌లు దారా రవికిరణ్మయి చెన్నయ్య,బూర్లె రామప్రసాద్‌లు చెప్పారు.గురువారం తమ పదవీకాలం పూర్తికావడంతో పాలకవర్గానికి సహకరించిన పంచాయతీ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.పారిశుధ్య సిబ్బందికి ఉపసర్పంచ్ రామప్రసాద్ దుస్తులను పంపిణీ చేశారు.అభివృద్ధి కార్యక్రమాల అమలుకు పంచాయతీ అధికార యంత్రాంగం ఎంతగానో సహకరించిందని రామప్రసాద్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో పదవీకాలం పూర్తి చేసుకున్న వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అర్జీలను పరిశీలించాలి

**కొల్లిపర, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** సచివాలయానికి ప్రజలు అందించే అర్జీలను విధిగా పరిశీలించాలని ఎంపిడివో విజయలక్ష్మి అన్నారు.గురువారం మండలంలోని చక్రాయపాలెం సచివాలయాన్ని డిప్యూటీ ఎంపిడివో దానయ్యతో కలిసి ఆమె తనిఖీ చేశారు.రికార్డులను



పరిశీలించారు.సచివాలయ సిబ్బందికి అవసరమైన సలహాలు, సూచనలిచ్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సచివాలయంలో విధులను నిర్వర్తించే ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు.సమయపాలన పాటించడంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు.ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తే సమస్యలు ఉండవని ఆమె స్పష్టం చేశారు.సచివాలయాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి రావాలని విజయలక్ష్మి చెప్పారు.

# ఘనంగా టిడి జనార్ధన్ జన్మదిన వేడుకలు

**వత్సవాయి, ఏప్రియల్ 2, ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రాజకీయ కార్యదర్శి మాజీ శాసన మండలి సభ్యులు టీడీ జనార్ధన్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ముందుగా గన్నవరం విమానాశ్రయం నుండి టీడీ జనార్ధన్‌కు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఎదురేగి స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి వీరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బ్యాండ్ మేళాలు, బాణాసంచాలతో కార్ల ర్యాలీ నిర్వహించి మంగళగిరిలో ఉన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి తోడుకొనివచ్చారు. అక్కడ తెలుగుదేశం పార్టీ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు టీవీ జనార్ధన్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం టిడి జనార్ధన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కలవగా ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది, పలువురు ఉన్నత స్థాయి అధికారులు టిడిపి జనార్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీరి స్వగ్రామమైన లింగాల గ్రామానికి విచ్చేయగా గ్రామ సరిహద్దులో మునేటి బ్రిడ్జి వద్ద పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురేగి స్వాగతం పలికి ఊరేగింపుగా గ్రామంలోనికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేయించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడి జనార్ధన్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

